# యుగనిర్మాణ యోజనా సత్సంకల్పములు

యుగనిర్మాణ యోజనా అభియానమును గాయత్రీ పరివార్ ఏ నిష్ఠతో మరియు తత్పరతతో ముందుకు నడిపిస్తోందో, ఆ బీజాన్ని యుగ ఋషి. వేదమూర్తి, తపోనిష్ఠ, యుగద్రష్ఠ పండిత శ్రీరామశర్మ ఆచార్యగారి ద్వారా వినిర్మితమైన సంకల్పము. ఇది మేము చేసే ప్రయత్నాలకు ఒక సునిశ్చితరూపములోఉన్న ఘోషణాపత్రము, దీని అధారంగానే మా మొత్తము ఆలోచనలు, యోజనలు, గతివిధులు మరియు కార్యక్రమాలు జరుగుతాయి. దీని ప్రత్యేక సూత్రములు వ్యక్తి, పరివారము, సమాజము మరియు రాష్ట్రములను అమూలాగ్రము మార్చేందుకు ఆధారశిలరూపములో ఉన్నాయి. ఏకత్వము, సమత యొక్క సర్వాంగపూర్ణమైన రూపురేఖలు - వసుధైక కుటుంబముయొక్క సమగ్ర పరికల్పన ఇందులో అందించబడ్డాయి. ఈ ఘోషణాపత్రమును మనము సరిగ్గా అర్ధము చేసుకొని, దానినిగూర్చి మననము మరియు చింతను చేయవలెను తద్వారా మనము మన జీవితాన్ని ఇదే మూసలో పోసినట్టుగా జీవించవలెను అని నిశ్చయించుకొనవలెను. ఇతరులకు ఉపదేశించే అపేక్షకు ముందు ఈ సంకల్పపత్రములోని ఆత్మనిర్మాణముమీద మొత్తము ధ్యానము కేంద్రితము చేయవలెను. ఒకొక్క మంచి వ్యక్తి కలిస్తేనే మంచి సమాజము ఏర్పడుతుంది.

## నవసృజన కొరకు సంకల్పించిన యుగశక్తి స్వరూపము



| యుగనిర్మాణ సూత్రములు: | నిత్యము పఠించాలి | నెమ్మదిగా పఠించాలి | అర్ధం చేసుకుంటూ చదవాలి | శ్రద్ధగా పఠించాలి |
|---|---|---|---|---|

★మేము ఈశ్వరుని సర్వవ్యాపి, న్యాయకారిగా భావించి ఆయన అనుశాసనాన్ని మా జీవితములోకి దించుకుంటాము.
★శరీరమును భగవంతుని మందిరాలుగా అర్ధముచేస్కొని ఆత్మ సంయమనము మరియు నియమితత ద్వారా ఆరోగ్యమును రక్షించుకుంటాము.
★మనస్సుని చెడు విచారములనుండి మరియు దుర్భావనలనుండి రక్షించి ఉంచేందుకు స్వాధ్యాయ సత్సంగములను వ్యవస్థీకృతం చేసుకుంటాము.
★ఇంద్రియ సంయమనము, అర్ధసంయమనము, సమయ సంయమనము మరియు విచార సంయమనమును ఎల్లప్పుడూ అభ్యసిస్తాను.
★మమ్మల్ని మేము సమాజము యొక్క ఒక అభిన్న అంగముగా అవగాహన చేసుకొని అందరి హితములోనే మాహితము ఉంది అని అర్ధము చేస్కొని వ్యవహరిస్తాము.
★మర్యాదలను పాటిస్తాము, చెయ్యకూడని పన్లని చెయ్యము, నాగరికి కర్తవ్యాలను పాటిస్తాము మరియు సమాజనిష్ఠకు ప్రతిరూపంగా నిలుస్తాము.
★అవగాహనాశక్తి, నిజాయితీ, బాధ్యతలు మరియు ధైర్యాన్ని జీవితముయొక్క ఒక అవిచ్ఛిన్న అంగముగా మార్చుకుంటాము.
★నలుపైపులా మధురత, స్వచ్ఛత, సాదాతనములను మరియు సజ్జనతాపూర్ణమైన వాతావరణాన్ని ఉత్పన్నము చేస్తాము.
★అవినీతివలన లభించే సఫలతను వదిలి నీతి మార్గంలో నడుచుటద్వారా అసఫలత కల్గినా దానిని శిరోధార్యము చేస్తాము.
★మనిషియొక్క స్థాయిని అతని సఫలత, యోగ్యత మరియు విభూతులను చూసికాక అతని సద్విచారముల, సత్కర్మల ద్వారా గుర్తిస్తాము.
★ఏది ఐతే మాకు ఇష్టంలేదో దానిని ఇతరులతో వ్యవహరించేటప్పుడు చేయము.
★నర- నారుల మధ్య పవిత్రమైన దృష్టిని ఉంచుకుంటాము
★ప్రపంచములో సత్ప్రవృత్తుల పుణ్య ప్రచారముకొరకు మా సమయాన్ని, ప్రభావాన్ని, జ్ఞానాన్ని, పురుషార్ధమును, మరియు ధనముయొక్క కొంత భాగాన్ని నియమిత రూపములో ఖర్చుపెడుతూ ఉంటాము.
★పరంపరలను పోల్చేటప్పుడు వివేకమునకు ప్రాముఖ్యతను ఇస్తాము.
★సజ్జనులను సంఘటితము చేయుటలోను, అవినీతి పారద్రోలేందుకు చేపట్టే కార్యక్రమాల్లో పూర్తి రుచిని కల్గిఉంటాము.
★రాష్ట్రీయ ఏకత్వము సమత యందు నిష్ఠను కల్గి ఉంటాము. జాతి, లింగ, భాషా, ప్రాంతము, సాంప్రదాయము మొదలగు వాటి కారణంగా పరస్పరము ఎలాంటిబేధభావలను కల్గిఉండము.
★**మనిషి తన భాగ్యానికి తానే నిర్మాత**, ఈ విశ్వాసాన్ని అధారంగా చేస్కొని మేము ఉత్కృష్ఠులముగా మారటానికి ప్రాధాన్యతను ఇస్తూ ఇతరులను శ్రేష్ఠులుగా తయారుచేస్తాము , తద్వారా యుగము తప్పక మారుతుంది.
★**మనము మారితే యుగము మారుతుంది, మేము బాగుపడితే యుగము బాగుపడుతుంది** అనే తథ్యముపై మాకు పరిపూర్ణమైన విశ్వాసము ఉంది.